


సోమవారం 10 ఆగస్టు 2026

పేజీలు : 8

# బోనం ఎత్తిన ప్రతి ఇంటా భక్తి పరవశం



బోనం ఎత్తిన మహిళలతో వీధులన్నీ సందడిగా మారాయి.. డప్పు చప్పుళ్లతో గ్రామం మార్మోగింది.. శివసత్తుల ఆటపాటలు, కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఆషాఢమాస బోనాల సందర్భంగా వట్‌పల్లి మండలం మరవెల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గౌడ కుటుంబాలకు చెందిన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా




# ఆగస్టు 15న భారీ భజన కార్యక్రమం

వేల గొంతులు.. ఒకే భజన

వేలాదిగా తరలిరావాలి.

హిందూ ఐక్యతను చాటాలి.

కరపత్రం విడుదల చేసిన రామభక్త భజన పరివార్.

మెదక్ (ప్రజాజ్యోతి )

హిందూ సమాజ ఐక్యతను చాటేలా ఆగస్టు 15న మెదక్ పట్టణంలో భారీ భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రామభక్త భజన పరివార్ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చామన్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదో వారం భజన కార్యక్రమాన్ని ఆగస్టు 15న సాయంత్రం 5 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. - మిగతా3లో





# ఫతేపూర్ రోడ్డుకు మోక్షమెప్పుడు?



అధ్వాన రహదారితో ప్రజల నరకయాతన

కొత్త రహదారి కోసం ఎదురుచూపులు

గుంతలమయమైన రోడ్డుతో ప్రయాణికుల అవస్థలు

కల్హేర్, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం ఫతేపూర్ గ్రామంలోని ప్రధాన రహదారి గత ఏడాది కాలంగా అధ్వానంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - మిగతా3లో



# వనంలో వన దుర్గ

మెదక్ (ప్రజా జ్యోతి )

ఆషాడ మాసం చివరి ఆదివారం కావున మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని మాత వనంలో వన దుర్గగా భక్తులకు దర్శనాన్ని ఇచ్చింది. అమ్మవారిని ఎండోమెంట్ అధికారులు వనంలో దుర్గామాతగా అన్ని రకాల పూల మొక్కలతో దుర్గామాతను అలంకరించారు ఈ అలంకరణ ఎంతో సౌభాగమానంగా ఉంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుడి వద్ద విపరీతమైన రద్దీ నెలకొంది.

# మెదక్ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి(గిరిజన) దినోత్సవ కార్యక్రమం





ఈ రోజు మెదక్ పట్టణంలోనీ ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో "ప్రపంచ ఆదివాసి (గిరిజన) దినోత్సవాన్ని" లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్,గిరిజన సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్,లు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9 నాడు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ను జరుపుకోవాలని 1994 లో తెలిపింది,ఆదివాసి హక్కులు, విద్య,ఆరోగ్యం,సహజ వనరులపై వారికున్న హక్కు,భాష, సంస్కృతి సాంప్రదాయాలు, ఉద్యోగం ఉపాధి, సామాజిక, ఆర్థిక,రాజకీయ సమానత్వం ఉండాలని ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి గుర్తింపుతో ఆదివాసులను గుర్తించడం జరిగింది.ప్రపంచ దేశాలలో ఆదివాసులు 90 దేశాలలో నివసిస్తున్నారు భారతదేశంలో ఆదివాసి 705 తెగలు జాతుల సమూహాలుగా ఉన్నారు, ప్రాంతాలవారీగా ఆదివాసులను వేరే వేరే పేర్లతో పిలవడం జరుగుతుంది తెలుగు రాష్ట్రాలలో కోయ, గోండు,చెంచులు, యానాదులు,నాయక్ పోడు, కొండారెడ్డి, ఎరుకుల,సుగాలి లంబాడ మొదలగు పేర్లతో పిలుస్తారు.స్వతంత్రం వచ్చి గత 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీని గూడాలలో, తండాలలో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి ఆదివాసులకు రక్షణగా ఉన్న పేసా చట్టాన్ని,ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న జీవో నెంబర్ 3 రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.

1) గిరిజన తండ గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలు గా గుర్తించాలి.

2)ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలి

3) సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పూర్తిస్థాయిలో సెలవు ప్రకటించాలి.

4)గిరిజన రిజర్వేషన్ ను 9వ షెడ్యూల్ లో చేర్చాలి.

5)గిరిజన భాషను 8వ షెడ్యూల్ లో చేర్చాలి.

6)మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర,బాలికల ఇంటిగ్రేటెడ్ వసతి గృహాల పనులు వేగవంతం చేసి భవనాలను త్వరగా అందించాలి.

7)గిరిజన గురుకుల డిగ్రీ, మరియు ఇంటర్ భవనాలు నిర్మాణాలు వేగవంతం చేసి అందించాలని వారు కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మూర్తి గారు,గిరిజన నాయకులు రఘు నాయక్,సురేష్ నాయక్, గణేష్ నాయక్, సుధాకర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, వినోద్ నాయక్,ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

**గ్రామదేవతలకు పాలకవర్గ ప్రత్యేక పూజలు**

**డప్పు చప్పులతో బైండ్ల దండకాలతో ఘట్టం ఎల్లమ్మ తల్లికి సమర్పణ**



**మనోహరాబాద్, ఆగస్టు 09 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ నూకల రాము అధ్యక్షతన తో పాలకవర్గం అంగరంగ వైభవంగా బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. అమ్మవారికి సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి కల్లుఘటం బెల్లం నీళ్లు శివసత్తులతో పూర్ణకాలతో ఉత్సాహంగా బైండ్ల దొండకాలతో ఘనంగా ఈ పండుగ నిర్వహించారు. అందులో భాగంగా పాలకవర్గం ప్రత్యేక చొరవతో గ్రామదేవతలకు శివసత్తులతో పాటు బోనాలు సమర్పించి గ్రామంలో ఉన్న రైతులను ప్రజలను దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు రాధిక మధు యాదవ్, చాకలి సత్యనారాయణ ( చిన్నికృష్ణ) ఎల్ మే భాస్కర్ యాదవ్, చింతల బాబు ముదిరాజ్, మార్క శ్రీకాంత్ యాదవ్, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, కాల్ మీ బాలమణి ఆంజనేయులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న భారీ భజన కార్యక్రమం

-మొదటిపేజీ తరువాయి

భక్తులు, హిందూ బంధువులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భజన కార్యక్రమం ద్వారా హిందువుల ఐక్యత, ధార్మిక చైతన్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.

## మెదక్ కిలాపై శ్రీ శ్రీ గట్టమ్మ తల్లి





**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ కిలపై వెలసిన ఘట్టమ్మ గుడికి ఈరోజుమెదక్ పట్టణ రంగరాజు కులస్తులు, బావ సాగర్ క్షత్రియ సమాజ్ వారి ఆధ్వర్యంలో మెదక్ ఖిల్లా పై పూర్వము అనగా కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలిసిన ఘట్టమతల్లికి ధూప దీప నైవేద్యములు రంగరాజు కులస్తులు సమర్పించి భక్తి శ్రద్ధతో అమ్మవారి దీవెనలు అందుకొని సమస్త మెదక్ పట్టణ ప్రజలను చల్లని చూపులతో చూడాలని ఆశీర్వదించాలని సకాలంలో వర్షాలు కురిచి పాడి పంటలతో ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ గట్టమ్మ తల్లి వేడుకోవడం జరిగినది ఇట్టి మహోత్సవంలో సంఘ పెద్దలు పెండేకర్ నర్సోజి. డోలాగర్ సతీష డోలాగర్ మనోహర్. డోలాగర్ విజయ్. మిరపకాయల భాస్కర్. మరియు అందరూ సంఘ సభ్యులు మహిళలు పురుషులు పిల్లలు వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయడశీ

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు.

# గురుకులంలో పోలీసుల దాష్టీకం!

-అర్ధరాత్రి హాస్టల్లోకి ప్రవేశించి విద్యార్థులపై లాఠీలతో దాడి?
-చిన్న గొడవ సద్దుమణిగినా.. పోలీసులను పిలిచిన ప్రిన్సిపల్
-నిద్రిస్తున్న విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీఛార్జి చేశారంటూ ఆరోపణలు
-పలువురు విద్యార్థులకు గాయాలు.. తల్లిదండ్రుల ఆందోళన
-ప్రిన్సిపల్ తీరుపైనా మండిపాటు..
- విచారణకు డిమాండ్






**జిన్నారం(ప్రజాజ్యోతి)** జిన్నారం గురుకుల విద్యార్థులపై పోలీసులు దాష్టీకానికి పాల్పడ్డారు, జిన్నారంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. విద్యార్థుల మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి ఘర్షణను సర్దుబాటు చేసుకున్నప్పటికీ.. అర్ధరాత్రి హాస్టల్‌లోకి పోలీసులు ప్రవేశించి నిద్రిస్తున్న విద్యార్థులపై లాఠీలతో దాడి చేశారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయని వారు పేర్కొన్నారు. చదువుకునే విద్యార్థుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పదో తరగతి.. ఇంటర్ విద్యార్థుల మధ్య గొడవ**

గురుకుల వసతి గృహంలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల మధ్య చిన్నపాటి వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. మాటామాటా పెరగడంతో విద్యార్థుల మధ్య ఘర్షణకు దారితీసింది. అయితే అనంతరం విద్యార్థులే పరస్పరం రాజీ చేసుకున్నారని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. పరిస్థితి సద్దుమణిగినప్పటికీ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య డయల్--100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగంలోకి దిగినట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

**అర్ధరాత్రి హాస్టల్‌లోకి..**

ప్రిన్సిపల్ ఫిర్యాదు మేరకు జిన్నారం పోలీసులు అర్ధరాత్రి సమయంలో గురుకుల హాస్టల్‌కు చేరుకున్నారని విద్యార్థులు తెలిపారు. ఆ సమయంలో పలువురు విద్యార్థులు నిద్రలో ఉన్నారని.. అయినప్పటికీ హాస్టల్‌లోకి ప్రవేశించిన పోలీసులు తమపై లాఠీలతో దాడి చేశారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాల్సిన చోట పోలీసులు లాఠీలు ఝుళిపించడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**'మేమే రాజీ చేసుకున్నాం.. అయినా కొట్టారు'**

విద్యార్థుల కథనం ప్రకారం.. తమ మధ్య జరిగిన గొడవను తామే పరిష్కరించుకున్నామని, ఎలాంటి ఉద్రిక్త పరిస్థితి లేదని చెబుతున్నారు. అయినప్పటికీ ఇద్దరు కానిస్టేబుళ్లు జగన్, ప్రసాద్ తమపై దౌర్జన్యంగా వ్యవహరించి లాఠీలతో చేతులపై,కాళ్లపై కొట్టారని ఆరోపించారు. తమకు తీవ్రంగా నొప్పులు, గాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

**పలువురు విద్యార్థులకు గాయాలు**





పోలీసుల లాఠీ దాడిలో అనిల్, ప్రేమ్, వికాస్, సికిందర్, రాము, సతీష్, ఆకాష్, దినేష్, కౌన్సిల్, అఖిల్ తదితర విద్యార్థులు గాయపడినట్లు వారి సహచరులు, తల్లిదండ్రులు తెలిపారు. అయితే గాయాల తీవ్రత, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. విద్యార్థుల ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**తెల్లవారేసరికి తల్లిదండ్రుల ఆగ్రహం**

విద్యార్థులపై పోలీసులు దాడి చేశారన్న విషయం తెల్లవారుజామున తల్లిదండ్రులకు తెలియడంతో వారు హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. తమ పిల్లల పరిస్థితిని చూసి ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపల్ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు. విద్యార్థుల భద్రతకు బాధ్యత వహించాల్సిన పాఠశాల యాజమాన్యమే పోలీసులను పిలిచి పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చిందని వారు ఆరోపించారు.

**గురుకులం వద్ద ఉద్రిక్తత**

తల్లిదండ్రుల ఆందోళనతో జిన్నారం గురుకుల పాఠశాల పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న జిన్నారం సీఐ రమణారెడ్డి గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం వారికి నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేసేందుకు ప్రయత్నించారు. పరిస్థితి అదుపులోకి వచ్చినప్పటికీ విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**'పోలీసులపై విచారణ జరపాలి'**

విద్యార్థులపై లాఠీలతో దాడి చేశారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని తల్లిదండ్రులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. చదువుకునే వయసులో ఉన్న విద్యార్థులతో పోలీసుల వ్యవహారశైలి ఇలాగే ఉంటే భయాందోళనలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో చిన్నపాటి వివాదం చోటుచేసుకున్నప్పుడు పాఠశాల యాజమాన్యం, పోలీసులు సంయమనంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించాల్సిందిపోయి.. పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చారని మండిపడుతున్నారు.

**ప్రిన్సిపల్ తీరుపైనా అసహనం**

విద్యార్థుల మధ్య గొడవ జరిగిన అనంతరం వారు రాజీకి వచ్చినా.. పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అర్ధరాత్రి సమయంలో విద్యార్థులతో మాట్లాడే క్రమంలో లాఠీలు ఉపయోగించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోపణలు నిజమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అదే సమయంలో ఘటనకు దారితీసిన అసలు కారణాలు, పోలీసులను ఆశ్రయించాల్సిన పరిస్థితి, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల ఆరోపణలు, తల్లిదండ్రుల ఆందోళనల నేపథ్యంలో ఘటనపై ఉన్నతాధికారులు నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యతోనే గిరిజన సమాజానికి వెలుగుబాట

ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా విద్య ప్రాధాన్యంపై చర్చ..
బొమ్మారెడ్డిగూడెంలో ఘనంగా వేడుకలు



**అందోలు, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** గిరిజన సమాజం అభివృద్ధికి విద్యే బలమైన పునాది అని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, బొమ్మారెడ్డిగూడెం సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు. ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లోని గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందినప్పుడే వారి జీవితాల్లో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, సరిపడా ఉపాధ్యాయులు, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు గిరిజన విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేసేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. వైద్యం, ఇంజినీరింగ్, న్యాయ, పరిపాలన, శాస్త్ర సాంకేతిక రంగాల్లో గిరిజన యువత రాణించేలా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**హక్కులు.. సంస్కృతి.. ఆత్మగౌరవం**

గిరిజనుల అభివృద్ధి కేవలం ఆర్థిక ప్రగతితోనే పరిమితం కాదని, వారి భూమి, అటవీ హక్కులు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడుతూ సమగ్ర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని జైపాల్ నాయక్ పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే గిరిజన సమాజాలు పర్యావరణ పరిరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం గిరిజనుల హక్కులు, సంస్కృతి, జీవన విధానం పట్ల సమాజంలో అవగాహన పెంచేందుకు దోహదపడుతుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. "ఒక్కో గిరిజన బిడ్డకు నాణ్యమైన విద్య అందితే.. ప్రతి గిరిజన కుటుంబం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది" అని జైపాల్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గణపతి నాయక్, మూడ్ గోపాల్, తిలక్, మేగావత్ అకేష్, దేవిదాస్‌తో పాటు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గడిలో, హౌసింగ్ బోర్డ్ కాలనీలో బోనాల ఉత్సవాలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్



**జహీరాబాద్ ఆగస్టు 09(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పరిధిలోని గడి మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా కాలనీ మొత్తం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై అలంక రించిన బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ బోనాల వేడుకలకు జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులతోకలిసి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రాతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు తరతరాలుగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ బోనాల పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో జీవించాలని, జహీరాబాద్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బోనాల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించ డంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిట లాడాయి. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ, పోతురాజుల విన్యా సాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుసు మాట్లాడుతూ, పండుగలు ప్రజల మధ్య సోదర భావాన్ని, ఐక్యతను పెంపొంది స్తాయని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి సంప్రదాయ పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించ వచ్చని తెలిపారు. శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని చైర్మన్ తెలిపారు. బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, కాలనీ ప్రజలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జమ్మిలోద్దీన్, అతిక్ హక్కని,అక్రమ్, నిజాముద్దీన్, జఫర్, రఫీ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, బర్కత్, శేఖర్, హినాయత్,లి స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సామ్రాజ్య వాదాన్ని, మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం,

ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

జహీరాబాద్ లో 2వ రన్ లో సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్

**జహీరాబాద్, ఆగస్టు 09(ప్రజా జ్యోతి న్యూస్)** సిఐటీయూ యంగ్ వర్కర్స్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైల్ భరో జయప్రదానికై జహీరాబాద్ లో 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సామ్రా జ్యాన్ని, మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దామని, ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించు కుందామని, పిలుపునిచ్చారు. ఎందరో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో సాధించు కున్న దేశ స్వాతంత్రాన్ని సంపదను సార్వభౌ మత్వాన్ని విదేశీ సంస్థలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతోందని ఆయన దుయ్యబట్టారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతి రేకంగా నేడు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని అన్నారు. అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మికులకు కార్మిక చట్టాలను ఒక్క కలం తోనే 29 చట్టాలను రద్దుచేసి వాటన్నింటినీ నాలుగు కోడ్స్ గా తీసుకురావడం అంటే కార్మికులు వారి మౌలిక హక్కులను పూర్తిగా హరించడమే అని అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు సంఘటిత అసంఘటిత కార్మికులకు నష్టం వాటి విధానా లని అవలంబిస్తున్న బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణకు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున బిజెపి పాలనకు చరమగీతం పాడితే తప్ప ఈ విధానాలను తిప్పి కొట్టలేమన్నారు. అందుకోసం ఆగస్టు 10న జరగనున్న జైలు భరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరేష్, సందీప్ రెడ్డి, కిరణ్, బాల్ రాజ్, రమేష్, రాజశేఖర్, రాంశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## ఫతేపూర్ రోడ్డుకు మోక్షమెప్పుడు?

-మొదటిపేజీ తరువాయి

కామారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతానికి సమీపంలో ఉన్న ఫతేపూర్ మీదుగా కంగ్టి, కల్హేర్, మార్డి, బీబీపేట్, సిర్గాపూర్ తదితర ప్రాంతాల నుంచి పిట్లం వైపు వెళ్లే ప్రయాణికులు ఈ మార్గాన్ని ప్రధానంగా వినియోగిస్తున్నారు. జాతీయ రహదారికి చేరుకోవాలన్నా ఈ రహదారిపైనే ఆధారపడాల్సి వస్తుండటంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. రహదారి పరిస్థితి నరకప్రాయంగా ఉందని వాహనదారులు, స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు రహదారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఫతేపూర్ రహదారి పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని వారు వాపోతున్నారు. నూతన రహదారి నిర్మాణం జరుగుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు కనిపించకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు సరిగ్గా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వెంటనే చర్యలు చేపట్టాలి**

సంబంధిత అధికారులు ఫతేపూర్ రహదారిని వెంటనే పరిశీలించి, తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పరిష్కారంగా నూతన రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, వాహనదారులు, స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## మహంకాళి దేవాలయం 27వ వార్షికోత్సవ ఉత్సవాలు




జహీరాబాద్, 09( ప్రజా జ్యోతి న్యూస్ ) నేటి విసోమవారం10 తేదీ నుండి జహీరాబాద్ పట్టణ సమీపంలోని మొగుడంపల్లి చౌరస్తా వద్ద గల మహంకాళి దేవలయం 27వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మహంకాళి దేవాలయం పూజారి రాజన్న తెలిపారు. మహంకాళి దేవాలయం 27 వార్షికోత్సవం సందర్భంగా సోమవారం బోనాలు, రంగము, 11న ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అమ్మవారి బలిపూజ, అభిషేకం, తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇట్టి దైవ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని తన, మన, ధనములతో సేవచేసి, అమ్మవారి తీర్థప్రసాదలను స్వీకరించి శ్రీ మహంకాళి మాత కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# రేపు పటాన్ చెరు లో వర్కింగ్ జర్నలిస్టుల టీయూడబ్ల్యూజే సమావేశం!

**జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీ యు డబ్ల్యూ- జే ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, హెల్త్ కార్డుల విషయం కూడా చర్చించనున్నట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిపోయిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్ తో పాటు జాతీయ సభ్యులు, రాష్ట్ర సభ్యులు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరు అవుతున్నారు. జిల్లా కమిటీ నాయకులు, ఈసీ సభ్యులు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు హాజరుకావాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక ఎజెండాగా ఈ సమావేశం జరుగుతున్నందున... ప్రతి ఒక్కరు సకాలంలో హాజరు కావాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# బోనం ఎత్తిన ప్రతి ఇంటా భక్తి పరవశం






**మరవెల్లిలో ఘనంగా ఆషాఢమాసం బోనాలు**

**ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ..**

**ఆటపాటలతో మార్మోగిన గ్రామం**

**అందోల్, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** బోనం ఎత్తిన మహిళలతో వీధులన్నీ సందడిగా మారాయి.. డప్పు చప్పుళ్లతో గ్రామం మార్మోగింది.. శివసత్తుల ఆటపాటలు, కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఆషాఢమాస బోనాల సందర్భంగా వట్‌పల్లి మండలం మరవెల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గౌడ కుటుంబాలకు చెందిన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల వేడుక**

బోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, శివసత్తుల ఆటపాటలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, యువత, చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. పాతతరం నుంచి కొనసాగుతున్న ఆచారాలను నేటితరం కూడా కొనసాగిస్తూ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు బోనాల వేడుకలు అద్దం పట్టాయి.

**గ్రామాభివృద్ధి.. పాడిపంటల కోసం ప్రార్థనలు**

ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



భక్తి.. సంప్రదాయం.. సామాజిక ఐక్యత కలగలిసిన మరవెల్లి బోనాల వేడుక గ్రామ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచింది.

# యూపీఎస్సీ ర్యాంకర్ భాస్కర్‌కు ఎమ్మెల్యే డాక్టర్. పి. సంజీవరెడ్డీ చే సన్మానం



**కల్హ్ ర్. 9.ఆగస్టు. ప్రజా జ్యోతి** యూపీఎస్సీ ఫలితాల్లో ఆల్‌ఇండియా 58వ ర్యాంకు సాధించిన కల్హేర్ మండలం పొమ్య నాయక్ తండాకు చెందిన ధరవత్ భాస్కర్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానించారు. ఆదివారం తండాలోని భాస్కర్ స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన తండా నుంచి వచ్చి కఠిన శ్రమ, పట్టుదలతో యూపీఎస్సీలో 58వ ర్యాంకు సాధించడం నియోజకవర్గానికే గర్వకారణమన్నారు. భాస్కర్ విజయం గ్రామీణ, గిరిజన యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని భాస్కర్ నిరూపించారన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాల్డోడి తుకారాం, వీర్‌శెట్టి, స్థానిక ప్రజాప్రతినిధులు, తండా పెద్దలు, గ్రామస్థులు, భాస్కర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నామ రవికిరణ్ ఘన విజయం

**77ఓట్ల మెజార్టీతో గెలుపు ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా శ్రీనివాస్ గుప్తాలు**



**జహీరాబాద్, ఆగస్టు 09 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు రసవత్తరంగా సాగగా, మాజీ కౌన్సిలర్, ఆర్యవైశ్య సంఘం మాజీ కార్యదర్శి నామ రవికిరణ్ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలుపై 77 ఓట్ల మెజార్టీతో ఆయన విజయం సాధించారు. మొత్తం 314 ఓట్లకు గాను 303 ఓట్లు పోలయ్యాయి. ఇందులో నామ రవికిరణ్‌కు 189 ఓట్లు, అల్లాడి నర్సింలుకు 112 ఓట్లు లభించాయి. ఫలితాలను ఎన్నికల అధికారి వెంకటేష్ ప్రకటించారు. నామ రవికిరణ్ ప్యానెల్ నుంచి ప్రధాన కార్యదర్శిగా బడిశెట్టి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారిగా బదంపేట్ శ్రీనివాస్ గుప్తా విజయం సాధించారు. విజయం అనంతరం నామ రవికిరణ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పోటీ స్నేహపూర్వకంగా, న్యాయబద్ధంగా జరిగిందని, సంఘం అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# బోనమెత్తిన హరిజనులు.. హోరెత్తిన పల్లె



దప్పు చప్పుళ్లు.. పోతురాజు విన్యాసాలు.. భక్తి పారవశ్యంలో కన్సాన్‌పల్లి నల్లపోచమ్మకు బోనం సమర్పించి సల్లంగ చూడాలని వేడుకున్న భక్తులు





**అందోల్, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** పల్లె వీధుల్లో దప్పు చప్పుళ్లు మార్మోగాయి.. పోతురాజు విన్యాసాలు ఆకట్టుకున్నాయి.. మహిళలు బోనాలతో తరలివెళ్లారు.. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆషాఢమాసం సందర్భంగా అందోల్ మండలం కన్సాన్‌పల్లి హరిజనవాడలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు ఇళ్లను శుభ్రం చేసుకుని, బోనాలను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. అనంతరం నెత్తిన బోనాలు ఎత్తుకుని, దప్పు చప్పుళ్లు, పోతురాజు విన్యాసాల మధ్య ఊరేగింపుగా నల్లపోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. భక్తులు నల్లపోచమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకోలు**

నల్లపోచమ్మ తల్లి తమను, తమ కుటుంబాలను సల్లంగ చూడాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా తమ మొక్కులు తీర్చుకున్నారు.

**పల్లె సంస్కృతికి ప్రతిబింబంగా వేడుక**

బోనాల ఊరేగింపులో డప్పు వాయిద్యాల నడుమ పోతురాజు చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో హరిజనవాడ పండుగ శోభను సంతరించుకుంది. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ నిర్వహించిన ఈ వేడుక పల్లె సంస్కృతి, భక్తి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మాణిక్య రెడ్డి, యాదగౌడ్, జెడ్పిటిసి రమేష్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆందోల్ మండల్ అధ్యక్షుడు నక్క రవీందర్, మాజీ వార్డ్ మాజీ మెంబర్ నక్క శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు యాదయ్య, చీలపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది

## ఘనంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు

-నింగమయ్య దేవునికి ప్రత్యేక పూజలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల(ప్రజాజ్యోతి)** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నింగమయ్య బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నింగమయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు, భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఏడాది నింగమయ్య బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది

నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. అమిత్ షా ఏదో ఒకరోజు సమాధానం చెప్పక తప్పదన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పటానికి బదులు వారినే క్షమిస్తున్నానని ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్?' (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమంలో ఓ విద్యార్థి తనతో పంచుకున్న ఆవేదనను రాహుల్ 'ఎక్స్' ద్వారా ఆదివారం పంచుకున్నారు.

ఉన్న భూమి అమ్మి, అదీ చాలక అప్పులు చేసి మరీ పరీక్షకు సిద్ధమైతే చివరికి దక్కిందేమీ లేదని బాధిత విద్యార్థి వాపోయినట్లు రాహుల్? చెప్పారు. ఇప్పుడు తనకు ఏదారీ కనిపించటం లేదని అతడు తనతో చెప్పినట్లు తెలిపారు. ఇది ఆ విద్యార్థి వైఫల్యం కాదని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వలేని ప్రస్తుత వ్యవస్థ వైఫల్యమని ఆయన విమర్శించారు. యువతే దేశానికి వెలుగు అని, వారికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

**'యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది'**

ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశపు గొప్ప బలం యువతేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, యువ భారతీయులకు తమ గళాలను, ఆందోళనలను వినిపించడానికి, తమ హక్కులు, కలలు, ఆకాంక్షల కోసం పోరాడటానికి ఒక వేదికను అందించడంలో ఐవైసికి ఉన్న ప్రాముఖ్యాన్ని